నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com


## సాగు నీటి కోసం రైతుల శ్రమ



నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సాగునీరు అందించడం కోసం ఆయకట్టు రైతులు చేయి చేయి కలిపి సాగునీటి కాలువను శుభ్రం చేశారు. నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ శివారు గ్రామానికి చెందిన ఆయకట్టుకు నిజాంసాగర్ 26వ డిస్ట్రిబ్యూటర్ ప్రధాన కాలువ నుండి మైలారం గ్రామం వరకు నసురుల్లాబాద్ మండల ఇరిగేషన్ అధికారి అజాం ఖాన్ ఆధ్వర్యంలో రైతులు ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ కాలువలో ఉన్న ముళ్ల లో పొదలను, రాళ్లను తొలగించారు. డిస్ట్రిబ్యూటర్ 26వ కాలువ మైలారం, మిర్జాపూర్ నాచుపల్లి తండా, తిమ్మాపూర్, అన్నారం కిష్టాపూర్ గ్రామ శివారు రైతులకు సాగునీరు చేరనున్న కాలువ సక్రమంగా లేకపోవడం రైతులు ఇబ్బందులకు గురయ్యారు. రైతుల సమస్యలను గుర్తించిన అధికారి రైతులతో సమావేశం అయి శ్రమదానం చెయ్యడంతో ఇబ్బందులు తొలిగాయని రైతులు తెలిపారు.

## విధులకు డుమ్మాకొట్టి మీటింగ్..?

- ఎమ్మెల్సీ ఎన్నికల వేళ పలువురు ఉద్యోగుల సమావేశం చర్చనీయాశం

నవతెలంగాణ-కామారెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల పని వేళల్లో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యాలయంలో పలువురు అధికారులు సమావేశం నిర్వహించుకోవడం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశగా మారింది. జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నాం వేళ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి విలేకరులు వెళ్లగా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వచ్చి తాము ఎమ్మెల్సీ ఎన్నికల గురించి మాట్లాడుకోవడం లేదని కేవలం డైరీ ఆవిష్కరణ కోసమే చర్చించుకుంటున్నామని తెలపడం గమనార్హం. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా.. రాజకీయ కార్యక్రమాలకు అధికారుల దూరంగా ఉండాల్సింది పోయి.. ఇలా సమావేశం కావడంపై భిన్నవాదనలు వినిపస్తున్నాయి.

# బర్డ్ ఫ్లూ కలకలం

- సుమారు 2 వేల కోళ్లు మృత్యువాత
- కొద్దిరోజులు చికెన్ తినొద్దని అధికారుల సూచన



మృత్యువాతపడ్డ కోళ్లు



కోళ్లను తీసుకెళ్తున్న ఓ వ్యక్తి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

పౌల్ట్రీ ఫామ్‌లలో కోళ్లు పెద్ద సంఖ్యలో మృతి చెందుతుండటంతో నిర్వాహకులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. మండలోని బాబాపూర్, భీంగల్, పల్లికొండ పౌల్ట్రీ ఫామ్‌లో గత రెండు రోజులుగా వేల సంఖ్యలోకోళ్లు మృత్యువాత పడుతున్నాయి. అయితే సోమవారం, మంగళవారం రోజుల్లోనే దాదాపు 2వేల కోళ్లు అకస్మాత్తుగా మృతి చెందాయి. దీంతో యజమానికి రూ.4లక్షల నష్టం వాటిల్లిందని వాపోయారు. కోళ్ల మరణాలకు బర్డ్ ఫ్లూ కారణమవుతోందేమో అనే అనుమానంతో అధికారులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ అధికారులు పౌల్ట్రీ ఫామ్‌ను సందర్శించి, మరణాలకు గల కారణాలను పరిశీలించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ.. ప్రజలు కొన్ని రోజులు చికెన్ తినడానికి ఆసక్తి చూపకూడదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పౌల్ట్రీ రైతులు స్వరక్షణ చర్యలు చేపట్టాలని, కోళ్లకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని అధికారులు సూచనలు అందించారు.

# అందరూ ఇన్‌చార్జులే

- సంక్షేమ హాస్టళ్లను పట్టించుకునేదెవరు..?

- శిథిలావస్థకు చేరిన భవనాలు
- వెంటాడుతున్న సమస్యలు
- తుప్పు పడుతున్న పెట్టెలు



నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండలంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల సమస్యలతో సతమతమవుతున్నాయి. ముఖ్యంగా ఇన్‌చార్జీ వార్డెన్‌లు ఉండటంతో.. సమస్యల పరిష్కారంపై దృష్టిసారించలేక పోతున్నారు. జుక్కల్ మండలంలో మండలంలోని ఖండేభల్లూర్ ఎస్సీ బాయ్స్, జుక్కల్ మండల కేంద్రం లోని ఎస్సీ హాస్టల్ , జుక్కల్ బాలికల హాస్టల్, వస తి గృహలు దయనీయ స్థితిలో ఉన్నాయి. గతంలో ఉన్న వార్డెన్‌లు బదిలీల్లో భాగంగా తమ స్వంత జిల్లాలకు వెళ్లారు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగించారు.

మండలంలో జుక్కల్ ఎస్సీ బాలురులో 49 మంది , జుక్కల్ బీసీ బాలికలు141 మంది, ఖండేబల్లూర్ బీసీ బాలురులో 60 మంది, కౌలాస్‌లో ఎస్టీ బాలుర వసతిగృహంతో 150 మంది విద్యార్థులున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన విద్యను పేదలకు అందించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. మౌళిక వసతులతో పాటు , పూర్తి స్థాయి సిబ్బంది నియమాకాలు చేపట్టక పోవడంతో హాస్టళ్లల్లో సమస్యలు తిష్ట వేసాయి. పట్టించుకోవాల్సిన ఎస్సీ, బీసీ, ఎస్టీ జిల్లా వేల్ఫేర్ కార్పోరేషన్ శాఖల అధిపతులు అరకొర నిధులు విడుదల చేయడంతో సమస్యలను పరిష్కరించలేక పోతున్నామని , బిల్లులు సమయానుకుంలంగా రాక పోవడం , బిల్లులు చేసే అవినితికి అలవాటు పడిన అధికారులు నిర్లక్ష్యం కారణంగా అచేతన స్థితిలోకి నెట్టివేయబడుతున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**ఇన్‌చార్జీలతో ఇక్కట్లు**

పిట్లం వార్డెన్.. జుక్కల్ బీసి బాలికల హాస్టల్‌కు వార్డెన్‌గా ఉంటున్నారు. బిచ్కుందకు చెందిన వార్డెన్.. ఖండేబల్లూర్ బీసీ బాలుర హాస్టల్ వార్డెన్‌గా పని చేస్తున్నారు. పెద్దకొడప్‌గల్ నుంచి.. కౌలాస్ ఎస్టీ హాస్టల్‌కు, జుక్కల్ ఎస్సీ హాస్టల్‌కు సైతం ఇతర ప్రాంతంలో పని చేస్తున్న వారికే ఇన్‌చార్జీ ఇవ్వడంతో వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు. ఒక్కో వార్డెన్‌కు రెండు నుంచి మూడు హాస్టళ్లను కేటాయించడంతో ఎక్కడా పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేక, అక్కడ నెలకొన్న సమస్యలు పరష్కరించి, మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారు.

**నిధుల సమస్య**

హాస్టల్ నిర్వహణకు స్వంత డబ్బులుతో పెట్టిన ఖర్చు బిల్లులు సకాలంలో రాకపోవడం, రెండుమూడు నెలలు అయిన నిధులు విడుదల కాకపోవడంతో బయటి నుండి తెచ్చిన అప్పులు వడ్డీభారం పడుతుంది. విద్యార్థులకు కావాల్సిన సౌకర్యలు చేయక పోతే సమస్యలు వస్తాయి, చేస్తే డబ్బులు సమయానికి రావు, వార్డేన్ పరిస్థితి ముందుపోతే నుయ్యి, వెనక్కి పోతే గొయ్యి అనే చందంగా మారిందని ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి.

**శిథిలావస్థకు భవనాలు**

జుక్కల్ ఎస్సీ హాస్టల్ భవనం పూర్తీగా శిథిలావస్థలో ఉంది. వర్షం పడితే ఉరుస్తుంద. పై పెచ్చులు ఊడిపడు తున్నాయి, గతంలో పని చేసిన వార్డేన్ పలు మార్లు నాయకులు, అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకున్న వారే లేరు. వర్షం దాటికి గదులలో నీరు వచ్చి చేరుతుండటంతో పాత ప్రభూత్వ ఆసుపత్రి భవనంలో మార్చెందుకు ఏర్పాట్లలో అదికారులు ఉన్నారని సమాచారం. బీసీ బాలికల హాస్టల్ భవనం విద్యార్థులకు సరిపడా గదులు లేవు. కొన్నేండ్ల క్రితం కట్టిన భవనం ప్రస్తుతం బాగానే ఉన్నా విద్యార్థినిల సంఖ్య పెరగడంతో గదుల సమస్య తీవ్రంగా నెలకొంది. ఖండేబల్లూర్ బీసి బాలుర హాస్టల్ భవనం పర్వాలేదు. కానీ నిధులు లేక మౌళిక సమస్యలున్నాయి. రీడింగ్ గదులు లేక ఒకే గదులలో అన్ని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కౌలాస్ హాస్టల్ భవనం కొత్తగా నిర్మించినప్పడికి నిర్వహణ సక్రమంగా లేక పోవడం, నాణ్యత లోపంతో కట్టడంతో నూతన భవనానికి బీటలు ఏర్పడ్డాయి. శివాపూర్ హాస్టల్ వార్డేన్‌కు ఇంచార్జీ బాద్యతలు ఇవ్వడం వలన కొంత ఇబ్బందిగా ఉంది.

**భవనాలు లేక ఎస్సి, మైనార్టీ గురుకులం ఇతర మండలాలకు తరలింపు**

కొన్నేండ్లుగా ఎస్సీ గురుకులం, మైనార్టీ గురుకుల పాఠశాలలు నిజాసాగర్ ఎస్సీ హాస్టల్, బిచ్కుంద కు మైనార్టీ హాస్టల్ తరలించారు. ముఖ్యంగా జుక్కల్‌లో ఉండాల్సిన హాస్టల్ లు స్వంత భవనాలు లేక పోవడంతో మైనార్టీ గురుకులం బిచ్కుందలో అద్దె భవనంలో కొనసాగుతుండగా, నిజాంసాగర్‌లోని అదే మండలానికి ప్రభూత్వ హాస్టల్ భవనంలో జుక్కల్ ఎస్సీ గురుకులం తరలించారు. తరలిస్తున్న క్రమంలో స్థానికులు అడ్డుకున్న జబర్దస్తీగా రాత్రికిరాత్రే తరలించారు.

## 10,11న ఎస్ఎఫ్ఐ 5వ జిల్లా మహాసభలు

- జయప్రదం చేయాలని పిలుపు..
- కరపత్రాలు ఆవిష్కరణ




కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ఈనెల 10 ,11 వ తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కామారెడ్డి జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు కామారెడ్డి జిల్లా కేంద్రంగా స్థానిక కర్షక్ బీఈడి కళాశాలలో రెండు రోజులపాటు జరగనున్నాయని, ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు 8 వేల కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలు తీష్ట వేశాయని వెంటనే వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్ ,సన్నీ , ప్రశాంత్ , రాజు ,శివ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ నిఘాలో ఇంటర్ ప్రాక్టికల్స్

- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఐఈవో



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రయివేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల నిర్వహణను జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు జరుగుతున్న కాకతీయ, ఎస్సార్, వెక్టార్ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలను తనిఖీ చేయగా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు జిల్లాలో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో జియో ట్యాగింగ్ చేయాలని, కెమెరాలు పని చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు పని చేయాలని ఆదేశించారు. చదివిన ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ తనిఖీల్లో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఒక నామినేషన్



నామినేషన్ స్వీకరణ

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బుధవారం ఒక నామినేషన్ దాఖలు అయింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడకు చెందిన గవ్వల శ్రీకాంత్ నామినేషన్ వేశారు. అభ్యర్థి నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ స్వీకరించారు. మొత్తంగా బుధవారం వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నలుగురు, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది నామినేషన్ వేశారు. -నిజామాబాద్ డెస్క్

# సంపద సృష్టికర్తలపై భారాలు వేయొద్దు

- పూర్తిగా కార్మిక వ్యతిరేక బడ్జెట్
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన కార్మిక సంఘాలు






నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన కార్మిక సంఘాల నాయకులు.. కామారెడ్డిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్ సిటీ

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్.. కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉందని కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి హన్మండ్లు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు భూమయ్య ఉపాధ్యక్షులు శివ మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపద దోచి పెట్టే విధంగా ఉందని అన్నారు. దేశంలో సంపద సృష్టించే కార్మికులు కర్షకులు పేదలు ప్రజల పైన భారాల మోపే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ దేశంలో పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఈ బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక ,వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అంబానీ ఆదాని బడా కార్పొరేట్ శక్తులకు గులాంగిరి చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే కాలంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంకావాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్‌బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వెంకటేష్, అధ్యక్షులు గంగాధరప్ప, ఏఐటియుసి దేవేంద్ర, చక్రపాణి, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ జిల్లా నాయకులు కిషన్ మురళి రవి విటల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, సి ఐ టి యు జిల్లా నాయకులు కటారి రాములు, రఫీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, చక్రి, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

**కామారెడ్డిలో సీఐటీయూ ఆధ్వర్యంలో..**

కామారెడ్డి : కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు కర్షకులకు ప్రజలకు వ్యతిరేకంగా సంపన్న వర్గాలకు మేలు చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామరెడ్డి ఆర్డీవో ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. కేంద్రదిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థం అవుతుందని మండి పడ్డారు. కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపద దోచి పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం బిజెపి మతోన్మాద ఆర్థిక దివాలకోరు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో సంపద సృష్టించే కార్మికులు కర్షకులు మున్సిపల్ గ్రామపంచాయతీ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం ఐకేపీ. అసంఘటిత రంగ కార్మికులకు పేదలు ప్రజల పైన భారాల మోపే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉండడం సిగ్గుచేటు అన్నారు. కార్మికుల కనీస వేతనాలు పెంచే ఆలోచన ఈ బడ్జెట్‌లో లేదన్నారు. ఈ బడ్జెట్ దేశంలో పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని, ఈ బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజనర్సు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు ప్రభు, నాయకులు సంతోష్, నరేష్, ప్రభాకర్, హెల్డి సాయిలు, శ్రీనివాస్, యాదగిరి, ప్రశాంత్, మల్లేష్, రాజ్, కళ్యాన్, లింగం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**బడ్జెట్ పత్రాలను దహనం చేసిన సీపీఐ**

కామారెడ్డి : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ బడ్జెట్లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వము చిన్నచూపు చూసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, అదే బీహార్, ఆంధ్రప్రదేశ్ లకు బడ్జెట్ ఎక్కువ కేటాయించడం తెలంగాణపై వారి ప్రభుత్వం కాదని చిన్న చూపునకు నిదర్శనమని మండిపడ్డారు. విద్య, వైద్యం, ఉపాధికి బడ్జెట్ కేటాయించకపోవడం తెలంగాణ ప్రజలను అగౌరవం పర్చినట్టని అన్నారు. బడ్జెట్ నిరుపేద వ్యతిరేక, పేదలను పట్టించుకోనని బడ్జెట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్, రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ రాజశేఖర్, ప్రెసిడెంట్ దేవయ్య, మల్లేష్, హైదర్, కాసిం, సాయిలు, నాగమణి, రాజమణి, రేఖ, భాషవ్వ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివప్రసాద్ పాల్గొన్నారు.

## సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే దిశగా పనిచేస్తాం

- ప్రభుత్వం సైతం సానుకూలంగా ఉంది
- వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్



మాట్లాడుతున్న గడుగు గంగాధర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కంఠేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలో గల చక్కెర ఫ్యాక్టరీలను తెరవడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలంగాణ వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు గడుడు గంగాధర్ అన్నారు. నిజామాబాద్ కో ఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీ(ఎన్‌సీఎస్‌ఎఫ్) సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని డిమాండ్‌తో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సును బి లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ రైతు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన గంగాధర్ మాట్లాడుతూ పంట మార్పిడిలో భాగంగా చెరుకు పంట వేయడానికి ఇక్కడ రైతులందరికీ మంచి అనుభవం ఉందని, గత పాలకులు తప్పుడు విధానాలు, అవినీతి అధికారుల అలసత్వం మూలంగా చక్కెర ఫ్యాక్టరీ మూలన పడిందని అన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా ఫ్యాక్టరీ పునా ప్రారంభానికి 6 కోట్ల రూపాయలు రైతులు అడగగానే ఫ్యాక్టరీ కార్మికుల జీతాభత్యాల కోసం అందించారని గుర్తు చేశారు. చెరుకు పెట్టేందుకు రైతులు ముందుకు రావాలని వారు కోరారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో తాము ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడుతానని అందుకు రైతు ప్రతినిధులు సైతం రావాలని కోరారు.

చెరుకు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య మాట్లాడుతూ రైతాంగం పోరాటాలతో నిజాంసాగర్ ఆయకట్టు స్థిరీకరణ, గుత్ప అలి సాగర్ ఎత్తిపోతల పథకం సాధించుకున్నట్టు తెలిపారు. నాలుగు శాసన సభ్యుల నియోజకవర్గ పరిధిలో ఎన్సిఎస్ఎఫ్ చక్కెర ఫ్యాక్టరీ ఉందని ఇందులో 23 వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, 92 ఎకరాల భూమి ఉందని, వీటిని కాపాడుకునేందుకు రైతు పోరాటం జరిగినట్టు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుగా ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రభుత్వం ప్రకటించి దానికి తగిన నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సదస్సును సిర్ప లింగం రైతు పాటలతో ఉత్తెజపరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ చేరుకు రైతు నాయకులు బి లక్ష్మణ్ రెడ్డి, సంతోష్, లక్ష్మారెడ్డి, పథ్వీరాజ్, నాగయ్య, వేల్పూర్ భూమయ్య, వినయ్ కుమార్,సిర్ప నాగయ్య, భూమారెడ్డి, కొట్టె గంగాధర్, కోటయ్య, చిన్నయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కన్నజీ గజానన్‌ను బుధవారం ముప్కాల్ మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీలర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు తిరుపతి, దాసరి నర్సింగ్ దాస్, కె.రవి, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసినందుకు నాగపూర్ గ్రామంలో బుధవారం మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు చిట్యాల శ్రీనివాస్, బషీర్ గంగాధర్, బషీర్ భూమన్న, చిట్యాల గంగాధర్, చిట్యాల సాయన్న, ఆనంద్, అశోక్, నవీన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న మాదిగ సంఘం సభ్యులు

## వ్యభిచారం నిర్వహిస్తే కఠినచర్యలు

- సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి



నవతెలంగాణ-కంఠేశ్వర్

వ్యభిచారం నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి హెచ్చరించారు. బుధవారం జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకునే అమ్మాయిలను కొందరు వ్యభిచార కూపంలోకి లాగుతున్నారని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చేసుకొని మభ్యపెడుతున్నారని తెలిపారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## చదువుకుంటేనే భవిష్యత్తు


మాట్లాడుతున్న హెచ్‌ఎం రత్నాకర్

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులు బడికి వెళ్లి చదువుకుంటేనే వారి భవిష్యత్తు బాగుంటుందని, పిల్లలను బడికి పంపకుండా తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదని బోధన్ మండలం పెంటాఖుర్దు హైస్కూల్హెచ్‌ఎం రత్నాకర్ విద్యార్థుల తల్లిదండ్రులతో అన్నారు. బుధవారం ఆయన పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని దోమలేడ్గి గ్రామంలో బడిబయటి పిల్లలను గుర్తించి పాఠశాలకు వారిని పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులకు కోరారు. గ్రామంలో 30 రోజులుగా బడికిరాని విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి పాఠశాలలో చేర్పించారు. బడి మానేసిన సాయికిరణ్, అఖిలేష్‌ను గుర్తించారు. 14 ఏళ్లు నిండిన సాయికుమార్ ను ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతిలో చేర్పించారు. ఆయన వెంట ఉపాధ్యాయుడు గంగాధర్, సీఆర్పీ విజయ్ ఉన్నారు.

## దేవాలయాల పరిరక్షణపై పాటల సీడి ఆవిష్కరణ


సిడిని ఆవిష్కరిస్తున్న బాలయోగి కృష్ణ మహారాజ్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా లింగేశ్వర ఆశ్రమం మల్లారం బాలయోగి కృష్ణ మహారాజ్ చేతుల మీదుగా హిందూ దేవాలయల పరిరక్షణపై ప్రత్యేకంగా పాడిన పాటల సిడీలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిరక్షణ సమితి నాయకులు పటేల్ ప్రసాద్ మాట్లాడుతూ.. న అతి పురాతనమైన ఆలయాలను, ఆలయాలకు సంబంధించిన విలువైన భూములను కొందరు కబ్జా చేస్తున్నారన్నారు. ఆలయాల భూములను మనమే కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో దేవాలయాలు దూప దీప నైవేద్యాలతో విలసిల్లాలని కోరారు. ఇక నుంచి ఆలయాల భూముల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున కాగడాలతో ర్యాలీలు నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో హిందూ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బాలయోగి కృష్ణ మహారాజ్ వారికి మార్గదర్శనం చేశారు.


## ముందస్తు అరెస్టులు


అరెస్టయిన మాజీ సర్పంచులు

నవతెలంగాణ-ముప్కాల్

గత మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఛలో హైదరాబాద్ కార్యక్రమంకు వెళ్తున్నారన్న విషయం తెలుసుకున్న పోలీసులు మాజీ సర్పంచులైన మట్ట సందీప్, ఆకుల రాజేశ్వర్, మారెల్లి విష్ణులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంను మాజీ సర్పంచులు విమర్శించారు. కార్యక్రమంలో వెంచిర్యాల, రెంజర్ల, కొత్తపల్లి గ్రామల మాజీ సర్పంచులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహా వృక్షానికి నిప్పు



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామ శివారులో రహదారికి ఆనుకొని ఉన్న పెద్ద వృక్షానికి మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. అటువైపు వెళ్తున్న వాహనదారులు ఆ చెట్టును చూసి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులుఫైర్ ఇంజన్‌తో నిప్పును ఆర్పేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ మధుసూదన్‌రెడ్డి, డిఓపి మారుతి, ఫైర్‌మాన్ అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికురాలిని విధుల్లోకి తీసుకోండి

- సిఐటియు ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మగ్గిడి జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్లో తొలగించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను పనిలోకి తీసుకోవాలని ఎమ్మార్వో, ఎంఈఓ, ఎంపీడీవోలకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య మాట్లాడుతూ.. 15 సంవత్సరాల నుండి సుంకరికాంతమ్మ, పెర్క ఎల్లు బాయ్, గుండ సాయమ్మ హైస్కూల్లో వంట ప్రారంభమైన నాటినుండి వంటచేస్తున్నారన్నారు. బిల్లులు రాకున్నా అప్పు చేసి బకాయిలు తీసుకొచ్చి పిల్లలకు వంట చేసి పెట్టారని తెలిపారు. ఈ స్కూల్లో హెచ్‌ఎంగా హరిత వచ్చినప్పుడు నుండి ఒక సంవత్సరం కాలొంగా సంత నిర్ణయాలు తీసుకుంటూ చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కొత్తవారిని తీసుకొచ్చి పాత వాళ్లు వద్దు అని కొత్త వాళ్లతో వంట చేయిస్తుందని తెలిపారు. తామ చేస్తామని ప్రాధేయపడ్డ వినకుండా వంట చేయిన్తుందని అన్నారు. గతంలో పట్టణంలోని బాయ్స్ హై స్కూల్‌లో ఇదే విధగా ప్రవర్తిస్తే సిఐటియు ఆధ్వర్యంలో చర్చించి వారిని పనిలో పెటామని తెలి పార. ఇప్పటికైనా మగిడి హై స్కూల్ హెచ్‌ఎంతో ఎమ్మార్వో, ఎంఈఓ, ఎంపీడీవో చర్చలు జరిపి పనిలో పెట్టుకోవాలని కోరారు. లేకుంటే పోరాటాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహి స్తామని తెలిపారు. కార్యక్రమంలో కుల్దీప్ శర్మ ,జక్కం సుజాత తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

## నేటినుండి అంతరిక్ష ఉపగ్రహ నమూనాల ప్రదర్శనలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెలెన్స్, డిఆర్‌డిఓ ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాకెట్లు, ఉపగ్రహాలు, మిస్సైల్స్ వంటి అంతరిక్ష ఉపగ్రహ నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడానికి కార్యక్రమాలు నిర్వహించనున్న ట్రు ఉమెన్స్ కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ, నిజామా బాద్ ట్రస్మా సభ్యులు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమాలు ఉమెన్స్ కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ట్రస్మా నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 15వ వరకు నిజామాబాద్, కామారెడ్డి సంయుక్త జిల్లాలో ఏర్పాటు చేయనుననట్ట చెప్పారు. నిజామాబాద్ పట్టణంలో 6, 7 తేదీలలో ఉ.గం.9.30 నుంచి 5.00 వరకు స్థానిక మహిళ కళాశాల (విమెన్స్ కాలేజ్) గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇస్రో నుంచి అధికారులు, సిబ్బంది వచ్చి ఈ నమూనాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ వారిలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయ దానికి తోడ్పడతారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనను విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కళాశాల కమిటీ అధ్యక్షులు ఎం.రాజేం దర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాస నిత్యానందం, పట్టణ అధ్యక్షులు కే.ధర్మరాజు, జిల్లా కార్యదర్శి గోజూరి అరుణ్, జిల్లా కోశాధికారి మధు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఆహార కల్తీపై చైతన్యవంతులు కావాలి

- వినియోగదారుల మండలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆహార కల్తీ మహమ్మారిపై చైతన్యవంతులు కావాలని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. డివిజన్ అధ్యక్షుడు పొడపెల్లి అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజుల రామనాదం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ – అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశంపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పులు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడంతో క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వల్ల అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతుందని, ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్‌లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్‌లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్‌పై ముద్రించాలని అన్నారు. వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని తెలిపారు. ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వలలో జాగ్రత్తలపై పట్టణంలోని అయిదు, సెంటర్లు హుస్నాబాద్ గల్లీలో రెండు, జర్నలిస్టు కాలని, మగ్దూమ్ నగర్, లలో అంగన్వాడీ కార్యకర్తలను చైతన్య వంతులను చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు రాజుల రామనాథం, ఉపాధ్యక్షుడు వి.యస్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్, అంగన్వాడీ సూపర్వైజర్లు వెంకట రమణమ్మ, నళిని, వెన్నెల, అంగన్వాడి టీచర్, అంగన్వాడి హెల్పర్స్, విద్యార్థిని, విద్యార్థులు, బాలింతలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .


మాట్లాడుతున్న కార్యదర్శి సాంబరాజు చక్రపాణి

## బీసీల కులగణన సర్వేలో బీసీ జనాభా ఎందుకు తగ్గింది?


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

బీసీల కులగణన సర్వేలో బీసీ జనాభా ఎందుకు తగ్గిందని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అబ్బగోని అశోక్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 2024 నాటి జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చేయించిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలలో బీసీ జనాభా ఎందుకు తగ్గిందని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల క్రితం 2014 నుండి 24 వరకు ఉన్నటువంటి లో 8 శాతం ఉంటే ఇప్పుడు 15 శాతానికి ఎలా పెంచారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగనన నివేదికలో తప్పుడు లెక్కలు ఉన్నాయని, దీని వలన బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణలో కేవలం ఈడబ్ల్యూఎస్ ఎస్ రిజర్వేషన్లు కాపాడుకునేందుకు అగ్రవర్ణాల కోసం చేసిన సర్వేల ఉందని, బీసీలను మభ్య పెట్టేందుకు ఈ యొక్క సమగ్ర కులగణన సర్వే పేరుతో బీసీలకు అన్యాయం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో కూడా బీసీలకు అన్యాయం జరగడం వలన కేసీఆర్ ప్రభుత్వాన్ని బీసీలు ఓడించారని, అదే గది ప్రస్తుతము ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా బీసీలు బుద్ధి చెప్తారని అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాని, స్థానిక సంస్థలో ఎన్నికల్లో గాని కాంగ్రెస్ కు ఓటమి తప్పదని హెచ్చరించారు. వెంటనే తమ వైఖరిని మార్చుకొని బీసీలకు న్యాయం జరిగే విధంగా చేయకపోతే బీసీ లందరూ రోడ్ల మీదికి వచ్చే పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరిక జారీ చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు బండి నారాయణ, స్వాతి రాజేశ్వర్, రుద్ర కృష్ణ, ఎల్లోల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జఠిలమైన సమస్య పరిష్కారం కావడం హర్షనీయం

- అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్


30 సంవత్సరాల స్ఫూర్తితో ముందుకు సాగిన మందకృష్ణ మాదిగకు, మాదిగలకు బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అసెంబ్లీలో శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. జటిలమైన సమస్య పరిష్కారం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సభలో సభ్యునిగా ఉన్నందుకు గర్వపడుతున్నానన్నారు.

## దినేష్ కులాచారికి ఘన స్వాగతం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి దినేష్ కలచారి ఎన్నికయ్యారని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ కలచారిని ఇందల్వాయి టోల్‌ప్లాజావద్ద స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. దినేష్ రైతు సమస్యల పట్ల రైతుల తరపున పోరాటాలు చేసి రైతులకు అండగా ఉండాలని ఆయన కోరారు.

## యువత సేవా కార్యక్రమాలను నిర్వహించాలి


గంగపుత్ర సభ్యులను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్

నవతెలంగాణ-ఎడపల్లి

యువత సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని, అప్పుడే మంచి గుర్తింపు వస్తుందని ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని పులిచెరువు గట్టు పైన ఎడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించిన సందర్భంగా ఈనెల 1వ నుండి కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు గంగపుత్ర సంఘం సభ్యులతో పాటు కుల పెద్దమనుషులను బుధవారం ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్ర సంఘం సభ్యులు, కుల సంఘ పెద్దలు గంగమ్మ దేవి విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావడం వారు అనుకున్నది సాధించడం యువతతోనే సాధ్యమైందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తో పాటు నాయకులు ఐరన్ల నవీన్ కుమార్ రత్నాకర్ రెడ్డి,, పోశెట్టి,ప్రసాద్ మచ్చూరి గంగాధర్, గంగపుత్ర సంఘం పెద్దలు పల్లికొండ గంగాధర్, పోశెట్టి దేవిదాస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎంపీడీవో


ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చింత రాజ శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏమైనా డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాల కేసులు నమోదయ్యాయని మండల వైద్యాధికారి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరసింహ స్వామిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏ గ్రామంలో కూడా డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు నమోదు కాలేదని డాక్టర్ నరసింహ స్వామి ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ అతని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందించడం ద్వారా ఆసుపత్రికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎక్కువ సంఖ్యలో ప్రసవాలు జరిగాలని గ్రామాల్లో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు అవగాహనలు కల్పించాలన్నారు.

## కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేసింది

- నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసిందని నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేఖరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ దేశంలో ఎక్కడ లేనివిధంగా కులగల చేపట్టి మొన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులాల వారీగా లెక్క తేల్చేసి బీసీలకు రానున్న రోజుల్లో అత్యధికంగా సీట్లు రిజర్వేషన్ పరంగా కేటాయించినట్టు తెలిపారు. త్వరలో జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎలక్షన్‌లో నిజాంబాద్ రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి నాయకత్వంలో తిరుగులేని పార్టీగా కాంగ్రెస్ పార్టీ అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు పెద్దపీట వేయడానికి సహకరించిన సీఎం, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

నవతెలంగాణ-పోతంగల్

మండలంలో కోటగిరి రహదారిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనిఖీ చేశారు. గౌతమ్ శింగారే, షేక్ హుస్సేన్ లు మద్యం తాగి పట్టుబడ్డారు. వారిని బుధవారం కోర్టులో హాజరుపరుచగా జడ్జి వారికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

## బిఎల్‌టీయూ నగర అధ్యక్షులుగా యాతల అనిల్‌కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బిఎల్‌టియు నిజామాబాద్ నగర కమిటీ అధ్యక్షులుగా యాతల అనిల్ కుమార్‌ను రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ నియమించారని, బిఎల్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ బుధవారం తెలిపారు. నగరంలో బహుజన కార్మికులను సంఘటిత శక్తిగా మార్చడం ద్వారా బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం లక్ష్యంగా పని చేస్తారని మేకల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైన్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

- జిల్లా అధ్యక్షులు కోయెడి నర్సింలు


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు కోయేడి నర్సింలు

నవతెలంగాణ-నవీపేట్

సైన్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కోయేడి నర్సింలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28ని పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవివీ జిల్లా అధ్యక్షులు కోయెడి నర్సింలు మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు విజ్ఞాన సమాజాన్ని రూపొందించడం కోసం విద్యార్థుల ఆలోచనలో మార్పు తీసుకువచ్చేందుకు సైన్స్‌పై అవగాహన కోసం ఉపన్యాస, వ్యక్తిత్వ పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్ రాజ్ కిషన్ రాజశేఖర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టడం నీ తరంకాదు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ పొద్దుటూరి వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టడం నీ తరంకాదని, ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, కొన్ని రోజులుగా ముస్లింలను తిడుతూ ఇప్పుడు ముస్లింల మద్దతు తీసుకుంటున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ పొద్దుటూరి వినయ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బిసి కులగనన, చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఎమ్మెల్యేకు మతిభ్రమించినట్టు భావిస్తున్నామని సూచించారు. రోజుకో మాట పూటకో అబద్ధం మాట్లాడే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే రాకేష్‌రెడ్డి అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం మానేసి కులచిచ్చు, మతచిచ్చు, పెట్టే విధంగా మాట్లాడడం రాకేష్‌రెడ్డికి అలవాటనని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాలు సాధిస్తుందని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com

## సైబర్ క్రైమ్‌పై అవగాహన



**నవతెలంగాణ-కామారెడ్డి**

సైబర్ జాగృత దివాస్ సంధర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇంద్ర నగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించరు. ఈ కార్యక్రమం లో 1.క్రిప్టో కరెన్సీ , బిట్ కాయిన్ ఫ్రాడ్ 2. పిరమిడ్ ,మల్టి లెవల్ మార్కెటింగ్ ఫ్రాడ్ 3. జంపుడ్ డిపాజిట్ ఫ్రాడ్ 4.డిజిటల్ అరెస్ట్ 5. ఏపీకే ఫైళ్లు 6. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్ 7.ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు 8. డైల్ 1930 ప్రాముఖ్యత 9. గోల్డెన్ అవర్ ప్రాముకృత గురించి అవగాహన కల్పించరు. ఈ కార్యక్రమం లో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్, స్కూల్ అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెలు కాస్తున్న బాలుడిని గుర్తించిన సీఆర్పీలు



**నవతెలంగాణ-నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో గొర్రెలు కాస్తున్న మహేందర్ అనే బడి బయట బాలుడిని గుర్తించినట్టు సి ఆర్ పి శంకర్ గౌడ్ తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలుడిని పనిలో పెట్టుకున్న గొర్రెల కాపరి యజమాని కుర్మ సాయిలుకు తగు కౌన్సిలింగ్ నిర్వహించి మరోసారి పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోనున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో సి ఆర్ పి వెంకట్ రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు

- **బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి**
- **కళ్యాణలక్ష్మి నిధులు స్వాహాపై విచారణ**

**నవతెలంగాణ-నసురుల్లాబాద్**

యువతికి పెండ్లి అయినట్లు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన నగదును రెవెన్యూ సిబ్బంది, అతని భార్య స్వాహా చేసిన సంఘటన వెలుగు చూడడంతో బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి బుధవారం బీర్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. బీర్కూర్ తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహించిన అతిమెల గణేష్ ఆరేళ్ల కిందట వీరాపూర్ గ్రామానికి చెందిన మమత అనే విద్యార్థి ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా ఆ పత్రాలను ఆసరాగా చేసుకుని మిగతా తప్పుడు ధ్రోపత్రాలు సృష్టించి కల్యాణ లక్ష్మి పథకం నిధులను అక్రమంగా వాడుకోవడంపై నేడు సబ్ కలెక్టర్ విచారణ చేపట్టారు. బీర్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా పని చేస్తూ ఏ విధంగా ఈ అక్రమానికి పాల్పడ్డాడని ఆరా తీశారు. నగదు స్వాహా ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్ నివేదిక ఇవ్వాలని సబ్ కలెక్టర్ తహసీల్దార్‌ను ఆదేశించారు. బీర్కూరు తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన వీఆర్ఏ గణేష్ పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, భారీ వర్షాలకు నీలమట్టమైన నివాసపు ఇండ్ల నష్టపరిహారం ను వాడుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కల్యాణ లక్ష్మి పథకం కు దరఖాస్తు చేసుకున్న ఫైల్ మాయం కావడం పట్ల ఇందులో ఉన్నత అధికారుల హస్తం ఉన్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన ఉన్నతాధికారులను వదిలేసి చిరు ఉద్యోగిపై కేసు నమోదు చేయడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీరి వెంట ఇంచార్జ్ ఎంపీడీవో భానుప్రకాష్, డీటీ రవికుమార్, ఎంపీవో మహబూబ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి

## ఎల్లారెడ్డిలో బస్ డిపో ఏర్పాటు చేయాలి

- **మంత్రికి ఎమ్మెల్యే వినతి**

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)**



ఎల్లారెడ్డి నియోజకవర్గం కేంద్రంలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కోరారు. బుధవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హైదరాబాదులోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో నిత్యం వందలాది మంది జీవనోపాధి కోసం పల్లెల నుంచి పట్టణానికి వచ్చే వారికోసం సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన, కావున బస్ డిపో ఏర్పాటు చేసి ప్రతి మారుమూల గ్రామాలకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. గత పాలకులు ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయలేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే నియోజకవర్గం వెనుకబడి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు వచ్చినటువంటి హామీలను నెరవేరుస్తుందన్నారు. దాంట్లో భాగంగా బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

**నవతెలంగాణ-భిక్కనూర్**

విద్యార్థుల స్కాలర్‌షిప్ లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద టీజీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంజయ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 7 కోట్ల 78 లక్షల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఖాళీగా ఉన్నటువంటి లక్ష 91 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. విద్య శాఖ మంత్రిని నియమించి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్, కార్యకర్తలు నిశాంత్, సందీప్, యోగేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా విపుల్ జైన్

**నవతెలంగాణ-కామారెడ్డి**



బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కామారెడ్డి పట్టణానికి చెందిన విపుల్ జైన్‌ను నియమించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విడుదల చేసిన స్టేట్ కౌన్సిల్ సభ్యుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విపుల్ జైన్ గతంలో బీజేపీ కామారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడు గా, జిల్లా ఉపాధ్యక్షుడిగా భాద్యతలు నిర్వహించారు. తనపై నమ్మకంతో స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి సహకరించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ విస్తరణకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

# మాజీ విప్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**నవతెలంగాణ-రామారెడ్డి**

మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ జన్మదినం సందర్భంగా బుధవారం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి , సీనియర్ నాయకులు రాథోడ్ సేవ్య నాయక్ హైదరాబాదులోని తన నివాసంలో గంప గోవర్ధన్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన జనహృదయనేత కొనియాడారు.

**భిక్కనూర్:** భిక్కనూరు పట్టణ కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, భూమ్ రెడ్డి, వేణు, రామచంద్రం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**కామారెడ్డి :** జిల్లాలోని పట్టణ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జన్మ దిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువజన ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డిని గత పదేండ్లలో గంప గోవర్ధన్ చేసిన అభివృద్ధిని గుర్తుచేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు పరుశురాం గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, శ్రీను, ఆనంద్, సాయిచరణ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని గంప గోవర్ధన్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్‌ల ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేశారు. అనంతరం శాలువా కప్పి, బొకే, మెమొంటో అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణ యాదవ్, ఈశ్వర్, సమీర్, బాబాగౌడ్, రాజ్ కుమార్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ విప్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన సీనియర్ నాయకులు

# అసైన్డ్ భూమిలో పనులు నిలిపివేశాం

**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి కలాం శివారులో 20030 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ అస్ అండ్ భూమిలో కొనసాగుతున్న పనులను నిలిపివేసినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం 257 మందికి 355 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ భూమిని లబ్ధిదారులకు పంపిణీ చేసింది కొందరు లబ్ధిదారులు భూముల్ని చదును చేసి పంటలు సాగు చేస్తుండగా మరికొందరు లబ్దిదారులు ఈ భూముల్ని చదును చేయక సాగు చేయకుండా అలాగే వదిలేశారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమిని క్రయవిక్రయాలు జరపకూడదని నిబంధనలు ఉన్నాయి కానీ కొందరు ఈ భూముల్ని విక్రయించగా కొందరు వ్యక్తులు దీనిని కొని చదును చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం తెలుసుకున్న తాసిల్దార్ శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని భూముల్ని పరిశీలించి అక్కడ కొనసాగుతున్న చదును పనులను నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఎవరైనా అక్రమంగా చదునుచేసి ఆక్రమణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట ఆర్ఐ మొహమ్మద్ సీనియర్ అసిస్టెంట్ సాయిలు ఉన్నారు.



భూములను పరిశీలిస్తున పలువురు

## వర్గీకరణకు శాశ్వత పరిష్కారం

**నవతెలంగాణ-పిట్లం**

దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న దళిత వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం పట్ల జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుహర్షం వ్యక్తం చేశారు. జస్టిస్ షమీం అక్తర్ సిఫారసులు ఆమోదించిన రాష్ట్ర క్యాబినెట్ క్రిమిలేయర్ జనాభా ప్రతిపాదికన దళిత ఉపకులాలను 1,2,3, గ్రూపుల వారిగా విభజించి వారికి రావలసిన రిజర్వేషన్ల ప్రక్రియకు అమలుకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ లో నివేదిక సమర్పించడం దశాబ్దాల మాదిగల పోరాటం కల నెరవేరిందని ఆయన అన్నారు. రాష్ట్ర రాజధాని లోని కాంగ్రెస్ పార్టీ మాదిగ ప్రజాప్రతినిధులతో బుధవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

## విరబూసిన మొర్రి

**నవతెలంగాణ-సదాశివనగర్**



మండలంలోని పలు గ్రామాలలో మొర్రిచెట్టు విరగకాసాయి. మొర్రి చెట్లలో పండ్లు వాటి గింజలలో మొర్రి పలుకులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుంది.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-కామారెడ్డి**

తెలంగాణ విద్యా శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సమగ్ర శిక్ష ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లాను అన్ని విభాగాల పనులలో రాష్టంలో జిల్లా ఉత్తమ స్థాయిలో ఉండేలా చూస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగుల పాత్ర కీలకం అని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేశ్వరరావు, రమణ, భాస్కర్, రాఘవేంద్ర ప్రసాద్, అఖిల్ కుమార్, సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షులు వాసంతి, నాయకులు రాములు, శ్రీధర్, సంతోష్ రెడ్డి, శ్రీను, షాంభవి, మాధవి, శైలజ, దీనిష్, లింగం, కళ్యాణ్, శశికల, సాయిలు, సుప్రియ సాయిరెడ్డి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో క్రైమ్ రేట్ తగ్గించాలి

**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సింధు శర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. క్రైమ్‌రేట్‌ను డిఎస్పి శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. క్రైమ్‌రేట్ తగ్గే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సంవత్సరానికి ఒకసారి నిర్వహించే తనిఖీలో భాగంగానే పోలీస్ స్టేషన్ తనిఖీ చేసినట్టు ఎస్పీ తెలిపారు. ఆమె వెంట ఎల్లారెడ్డి సిఐ రవీందర్, ఎస్సై మల్లారెడ్డి ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సింధు శర్మ

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

- **ఎస్ఐ రాజు**

**నవతెలంగాణ-పిట్లం**

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు స్థానిక ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా నది నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్ల ఇసుక వాహనాలను మండలంలోని బండాపల్లి గ్రామ సమీపంలో పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

## కులగణన దేశానికే ఆదర్శం

**నవతెలంగాణ-కామారెడ్డి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. బుధవారం ఇక్కడ మాట్లాడుతూ దేశ భవిష్యత్ కోసం భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. దేశంలో తొలిసారి తెలంగాణలో కులగణ చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందన్నారు. దీంతో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్క తేలిందన్నారు.

## పీహెచ్‌సీలో కంటి వైద్య పరీక్షలు

**నవతెలంగాణ-భిక్కనూర్**

భిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కంటి వైద్య నిపుణులు రవీంద్ర పాటిల్ కంటి సమస్యతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్య తీవ్రంగా ఉన్నవారికి మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అనంతరం మందులు అందజేసి వైద్యుల సూచనలు సలహాలు పాటించాలని సూచించారు.

## ఆర్య క్షత్రియ సంఘ కార్యవర్గం ఎన్నిక

**నవతెలంగాణ-తాడ్వాయి**

మండలంలోని ఎండ్రి యాల్ గ్రామ ఆర్య క్షత్రియ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షులు సంతాజి గారి రమేష్ రవు బుధవారం తెలిపారు. అధ్యక్షులుగా అంబీర్ ప్రసాద్ రావు, కార్యదర్శిగా సంతాజి గారి చిన్న గంగారావు ఎన్నికయ్యారని, డైరెక్టర్లుగా శంకర్రావు, గోపాల్ రావు, కరుణాకర్ రావు, సురేందర్ రావు ఎన్నికయ్యారని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం



**నవతెలంగాణ-నిజాంసాగర్**

మండలంలోని మల్లూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.5లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు కాంగ్రెస్ నాయకులు బుడిమే శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లూరు, జక్కపూర్ గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మిగిలిన అభివృద్ధి పనులు ఏవైతే ఉన్నాయో అవన్నీ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒంటరి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది అంజయ్య, గొల్ల హనుమండ్లు, కర్ణం గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ మేళా పోస్టర్ల ఆవిష్కరణ

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న సౌత్ క్యాంపస్ లో బుధవారం స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 11 నుండి 16 వరకు నిర్వహించబోయే స్వదేశీ మేళా పోస్టర్లను క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తుల, ఆర్థిక స్వావలంబన, స్వదేశీ పరిజ్ఞాన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, స్వదేశీ ఆహారపు అలవాట్లు, నూతన విద్యా విధానాలు, భారతీయ క్రీడా స్ఫూర్తి,జీవన వైవిధ్యాలు తదితర అంశాలపై స్వదేశీ మేళాలో వివరించడంతోపాటు అమ్మకం కేంద్రాలు సైతం ఉంటాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆరు రోజుల పాటు జరిగే స్వదేశీ మేళాలో ఎన్నో అంశాలను నేర్చుకోవచ్చని, కొనుగోలు చేయడానికి అమ్మకాలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ డా.వంగ రాహుల్ కుమార్, విభాగ విచారక్ డా.మొగిలిచర్ల యాలాద్రి, సంఘర్షణ ప్రముఖ్ డా.తంగలపల్లి సంతోష్ గౌడ్ మెదక్ జిల్లా కన్వీనర్ డా.నారాయణ పాల్గొన్నారు.

## టీకాల గడువు తేదీ పరిశీలించాలి



రికార్డులను పరిశీలిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్

**నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)**

రాజంపేట్ పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తిప్పాపూర్, తలమడ్ల గ్రామాలలో ఇమ్యూనేషన్ కార్యక్రమాన్ని హెల్త్ సూపర్‌వైజర్ మంజూరు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ రికార్డు పరిశీలన, టీకాల వివరాలు, గడువు తేదీలు పరిశీలించి క్రమం తప్పకుండా పిల్లలకు టీకాలు వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గంగమణి, సంగీత, ఎఎన్ఎం చంద్రకళ, యాదమ్మ, కవిత, మంజుల, ఆశలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ, పెద్దమ్మ ఆలయ ఉత్సవాలు

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ధర్మయ్య, లింగారెడ్డి, సిద్ధ రాములు, ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య, నర్సింలు, స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అంతంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వనదుర్గ పెద్దమ్మ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రాంగణంలో హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com

## విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ అందజేత



**నవతెలంగాణ-ఆర్మూర్**

లయన్స్ క్లబ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు చెరుకు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు వనజ, సభ్యులు అంబల్ల తిరుపతి, విజయానంద్, శశిధర్ రెడ్డి, గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద దినేష్ కుమార్‌కు ఘన స్వాగతం



**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

బిజెపి జిల్లా అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికై మొట్టమొదటి సారి జిల్లాకు వచ్చిన కులచారి దినేష్ కుమార్ కు ఇందల్ వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద బిజెపి నాయకులు స్వాగతం పలికారు. ఇందల్ వాయి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ అద్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమనికి జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి దినేష్ కుమార్‌ను స్వాగతించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**నవతెలంగాణ-ఆర్మూర్**

జాతీయ రహదారి మామిడిపల్లి యానం గుట్ట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ బుధవారం తెలిపారు. దేగాం గ్రామానికి చెందిన గుండ పెద్ద గంగారం ( 67) తుర్లికొండ వైపు సైకిల్ పై వెళుతుండగా హైదరాబాదు నుండి ఆర్మూర్ వైపు వేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఏటీఎంలో చోరీకి యత్నం

**నవతెలంగాణ-ఎడపల్లి**

మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ కు అనుసంధానంగా ఉన్న ఏటీఎంలో గత అర్ధరాత్రి గుత్తి తెలియని వ్యక్తులు చొరబడి దొంగతనానికి యత్నించి విఫలమయ్యార. కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. చోరీకి వచ్చిన దుండగులు పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పరారయ్యారని మేనేజర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన స్థలానికి విజయబాబుతోపాటు, ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది చేరుకొని ఏటీఎంను పరిశీలించారు. చోరీ జరగకపోవడంతో బ్యాంక్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్సైతోపాటు పోలీస్ సిబ్బంది రాత్రి వేళలో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం పట్ల ఎడపల్లి మండల ప్రజలు పోలీస్ అధికారులను, ఇబ్బందిని అభినందిస్తున్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో

## రెండు రోజుల జైలు శిక్ష

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/బోధన్**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మండల కేంద్రానికి చెందిన ఆలకుంట హనుమంతుకు ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. బుధవారం కేసు విచారణ చేసి జైలుశిక్షన ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపద్దన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానాలతో పాటు కొన్నిసార్లు జైలు శిక్ష కూడా గురికావాల్సి వస్తుందన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలను పాటిస్తూ వాహనదారులు ప్రయాణాలు సాగించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కమ్మరపల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన సాదుల శ్రీనివాస్‌కు ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష**

**బోధన్ :** బోధన్ పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిస్తున్న హున్సా గ్రామానికి చెందిన కే.మధుకర్ , బోధన్ లోని బిటీ నగర్‌కు చెందిన ఇంతియాజ్‌ను బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి ఎదుట హాజరుపరిచారు. వారికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు బోధన్ పట్టణ సిఐ వెంకటనారాయణ తెలిపారు.

## ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు అన్యాయం చేశాయి

- ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌ఫాల్

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు అన్యాయం చేశాయని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్క కొమురయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు అన్యాయం చేశాయని అన్నారు. సమయానికి వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని, మోడీ నాయకత్వంలో విద్యావ్యవస్థ దేశంలోనే చాలా మంచి మార్పు తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేదని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నీరుగారిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య 40 ఏళ్లుగా విద్యావ్యవస్థలో అనుభవం ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రజలంతా తిరగబడుతున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశంలో కూడా బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి,మేడపాటి ప్రకాష్,టక్కర్ హనుమంత్ రెడ్డి లక్ష్మీనారాయణ,స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




మాట్లాడుతున్న నాయకులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మిక సమస్య పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రకటించిన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వమే నేరుగా జనవరి నుంచి అకౌంట్లో వేస్తున్నామని చెప్పిందని, ఇతవరకు అమలుచేయ లేదని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స యూనియన్ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జనగం గంగాధర్, జిల్లా అధ్యక్షులు రాజేష్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటచేసిన సమావేశంలో వార మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేస్తానని చెప్పి ఎన్నికల్లో చెప్పిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇండ్లు ఇండ్ల, స్థలాలు ఇస్తామని చెప్పి చెప్పిందని, దాన్ని వెంటనే అమలు చేయాలని తెలిపారు. లేకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో వర్ని మండల అధ్యక్షులు మారయ్య, కార్యదర్శి సాయిలు, రాజు, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు

### తెలుగు బుక్ ఆఫ్ రికార్డుకు

## ఎంపికైన వాణి హైస్కూల్ విద్యార్థి



**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

మండల కేంద్రంలోని వాణీ హైస్కూల్లో ఒకటవ తరగతి చదువుతున్న గుట్ట వంశిక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు "పేరిణి నృత్య ప్రదర్శనకు గాను ఎంపికైందని వాణి హైస్కూల్ కరస్పాండెంట్ మోహమ్మద్ నబీ బుధవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా 216 మంది విద్యార్థులు ఒకే వేదిపై పేరిణి నృత్య ప్రదర్శన చేయగా తెలుగు బుక్స్ రికార్డ్స్ జ్యూరి మెంబర్స్ అలకించి ఈ సందర్భంగా "వంశిక పేరును నమోదు చేసినట్లు మోహమ్మద్ నబీ వివరించారు. ఈ సందర్భంగా వాణి హైస్కూల్ కరస్పాండెంట్ మోహమ్మద్ నబీ, ప్రధానోపాధ్యాయులు బి. మోహన్ రాజ్ మాట్లాడుతూ.. తమ పాఠశాలకు చెందిన వంశిక పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించి జ్యూరి సభ్యుల మన్ననలు పొందడం శుభపరిణామ మన్నారు. అతి చిన్న వయసులోనే ఈ ఘనతను సాధించడం పాఠశాలకే గర్వకారణ మన్నారు. అనంతరం పాఠశాలలో సిబ్బంది వంశికను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

### 10 నుండి నులిపురుగుల

## నివారణ మాత్రలు పంపిణీ చేయాలి

- నులి పురుగుల నివారణపై శిక్షణ, అవగాహన



మాట్లాడుతున్న వైద్యాధికారిని సాయిస్తాపిర్దోస్

**నవతెలంగాణ-ఎడపల్లి**

నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ఈనెల 10నుండి ప్రారంభిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సాయిస్తాపిర్దోస్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్‌డిడి కార్యక్రమం సమావేశంలో వైద్యాధికారి మాట్లాడారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలలోపు బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రమే వేసినట్లయితే వారు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. పిల్లల ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మండల కేంద్రంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో నులి పురుగుల నివారణ మాత్రాలను ప్రభుత్వ పాఠశాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ వైద్య సిబ్బంది మాత్రలను పంపిణీ చేయనట్లు ఆమె తెలిపారు. నులి పురుగుల మాత్రలను వాడినట్లయితే బాలబాలికలు ఆరోగ్యంగా ఉంటూ సమయానికి భోజనాన్ని తీసుకుంటారని ఆమె గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కల్లు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు రాజేశ్వర్, సీనియర్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కరు పాల్గొన్నారు.

## కులగణన చేసి మాట నిలుపుకున్నాం

- కాంగ్రెస్ నాయకులు
- స్వీట్లు పంచుకొని కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకుడు రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి, ఓబిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్ స్వీట్లు పంచి ధన్యవాదాలు తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి దిగాంబర్, వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, మాజీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి లవంగ ప్రమోద్, సెల్ అధ్యక్షులు టి రాజ్ గగన్, టౌన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ సుభాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సాక్రెటి ఆకుల మహేందర్, జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ సన్నీ గౌడ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

- కార్యదర్శి సీతయ్య



మాట్లాడుతున్న ఎస్సీఈబి కార్యదర్శి సీతయ్య

**నవతెలంగాణ-ఎడపల్లి**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి బాల బాలికలు బోధనపై ప్రత్యేక దృష్టి సారించి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణ శాతం సాధించాలని ఎస్సీఈబి కార్యదర్శి సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ తెలుగు ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున బాల బాలికలు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఉపాధ్యాయులు చెప్పిన బోధన అంశాలను చక్కగా విని చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న ఆయన స్థానిక ఉపాధ్యాయులను వివరణ అడిగి తెలుసుకున్నారు. సాయంకాలం సమయంలో పదవ తరగతి బాల బాలికలకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎడపల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరహరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం



మాట్లాడుతున్న ఆలయన కమిటీ సభ్యులు

**నవతెలంగాణ-ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అధికారుల, వే ద పండితుల మంత్రోచ్ఛవాళ మధ్య ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఈ వో గింజుపల్లి వేణు మాట్లాడారు. వారం రోజులుపాటు జరిగే స్వామి వారి జాతర ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రఘు, శ్రీరంగం కొండమా చార్యులు, శ్రీనివాస చారి, ఆలయ కమిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దినేష్ కులచారికి సన్మానం



**నవతెలంగాణ-ఆర్మూర్**

మరోసారి జిల్లా అధ్యక్షునిగా నియామకమైన దినేష్ కులాచారి మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓ ఇంటర్నేషనల్ హోటల్లో నిర్వహించిన బిజెపి జిల్లా సమావేశంలో ఆయన్ను కలిశారు. వీరి హయాంలోనే ఎంపీ ఎమ్మెల్యేలు ఏ విధంగా గెలిచారో అదేవిధంగా ఎమ్మెల్సీలు సైతం గెలవాలని ఆ విధమైన ప్రణాళికలు రచించాలని, మరింత బలపడే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## శుభ్రతపై అవగాహన



**నవతెలంగాణ-మోపాల్**

బోర్గాం (పి) జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాంని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుష్టు, క్షయ వ్యాధికి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధుల గురించి, వ్యాధులు రాకుండా ముందుగానే నివారపై కోఆర్డినేటర్ రవి గౌడ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెల 10న నిర్వహించే నేషనల్ డి వార్మింగ్ డే గురించి ఆల్బెండ్ జోల్ మాత్రమే గురించి డాక్టర్ సంతోష్ కుమార్ విద్యార్థులకు తెలిపారు. తమతోపాటు తమ తల్లిదండ్రులకు కానీ ఇంట్లో ఉండే వృద్ధులకు గాని ఆరోగ్య శుభ్రత పాటిస్తూ ఉండేవిధంగా వివరించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్, హెల్త్ సూపర్వైజర్ స్రవంతి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కేజీబివిలో బాలికల దినోత్సవ వేడుక



**నవతెలంగాణ-ధర్పల్లి**

కేజీబీవీలో హాస్టల్ ధర్పల్లిలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థినీలకు అందరికీ బాలిక విద్య ,లింగ వివక్షత ,బాలల హక్కులు, ఫోక్సో యాక్ట్, గుడ్ టచ్, బాడ్ టచ్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ బాలిక దినోత్సవంపైన విద్యార్థినిలకు డ్రాయింగ్ కాంపిటీషన్, స్పీచ్, సింగింగ్ కాంపిటీషన్ నిర్వహించి, తదనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత ,పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రంజిత్, డి హెచ్ఇడబ్ల్యూ కోఆర్డినేటర్ పుష్ప హాజరయి విద్యార్థులకు బాలిక విద్య గురించి వివరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సుమలత గారు మరియు ఉపాధ్యాయినులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## జేఎంకేపిఎంను సందర్శించిన శాస్త్రవేత్తలు, ఉద్యోగులు



మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు, ఉద్యోగులు

**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**

మండలంలోని మనోహరాబాద్ గ్రామంలోని జేఎంకేపిఎం రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఒరిస్సాకు చెందిన కేంద్ర ప్రభుత్వ శాస్త్రవేత్తలు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన గిరిజన ప్రాంత ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం సందర్శించారు. వారికి ఎఫ్ఈఓ గ్రూపుల నిర్మాణం, బలోపేతంపై డైరెక్టర్లతోపాటు కోరి తిరుపతిరెడ్డి, అల్లూరి సంతోష్ వివరించారు. కార్యక్రమంలో వెలుగు సంస్థ ప్రతినిధులు రూపేష్ కుమార్ నాయక్, జనార్ధన్ బిగాల్, అధికారులు సదానందు ప్రధాన్, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## సూపర్ బ్రెయిన్ యోగపై అవగాహన



సూపర్ బ్రేయిన్ యోగ అవగాహనలో పాల్గొన్న విద్యార్థులు

**నవతెలంగాణ-రెంజల్**

మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సూపర్ బ్రెయిన్ యోగ శిక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల గుంజీల మాస్టర్‌గా పేరొందిన అందే జీవన్ రావు ఉద్యోగ విరమణ పొందిన తర్వాత మొదటిసారిగా ధూపల్లి పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా యోగ శిక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయురాలు బి. వెంకటలక్ష్మి తెలిపారు. సూపర్ బ్రెయిన్ యోగ శిక్షణ ద్వారా విద్యార్థులలో మెదడు చురుకుగా పనిచేస్తు జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సూపర్ బ్రెయిన్ యోగ ప్రతి రోజు విద్యార్థులకు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో టిఆర్టియు మండల అధ్యక్షులు సోమలింగం, ఉపాధ్యాయులు కృష్ణ, సాయన్న రాజేశ్వర్, ప్రభాకర్, రాధా, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి



## పాలాభిషేకం

**నవతెలంగాణ-ఆర్మూర్**

తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగనన చేపడతామని మాట ఇచ్చి ఆ కులగణనను పూర్తి చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఓబిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ బుధవారం పివిఆర్ భవన్‌లో పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణనతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ

## కౌలాస్‌లో ఘనంగా రథోత్సవం



**నవతెలంగాణ-జుక్కల్**

జుక్కల్ మండలం కౌలాస్ లో రథ సప్తమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మహారాజ్‌లు పాల్గొన ప్రవచనాలు ఇచ్చారు. బుధవారం తెల్లవారు జామున రథన్ని లాగుతూ సాంప్రదాయ నృత్యాలతో గ్రామ విధుల్లో ఊరేగింపు జరిపారు. అనంతరం మహాదేవ్ మందిరం దగ్గర నిర్వహించిన అగ్ని కుండం లో నిప్పు లపై నడిచి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. తెలంగాణాతో పాటు కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం లో కౌలాస్ మాజీ సర్పంచ్ గొల్ల హన్మాండ్లు, మాజీ వైస్ ఎంపీపీ ఉమాకాంత్ దేశాయి, నాయకులు శంకర్ పటేల్, విట్టల్ పటేల్,వీరేష్ పటేల్ ప్రకాష్ పటేల్, బోడ సాయిలు, చిన్న హన్మగౌడ్, పాకాలి వెంకటి, బి గంగాధర్, మల్లప్ప, కలయిక నారాయణ, సంగప్ప బాబాప్ప వినయ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



**నవతెలంగాణ-నిజాంసాగర్**

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్టు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. నిజాంసాగర్ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నటువంటి కొంకుల నర్సింలు అనే వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు. అతని పై కేసు నమోదు చేసి ఆ ట్రాక్టర్ ను సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా ఎవరైనా చేసినట్లయితే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకో బడును అని ఆయన హెచ్చరించారు.

# లాభదాయకం.. పందిరి సాగు

- కూరగాయల సాగుపై రైతుల ఆసక్తి
- వార సంతలో విక్రయాలు
- జిల్లాలో 11 వందల ఎకరాల్లో సాగు

**నవతెలంగాణ-లింగంపేట్**

**గ్రామీణ ప్రాంతంలోని రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని ఉద్దేశంతో సరికొత్త ఆలోచనతో పందిరి వేసి వివిధ రకాల కూరగాయల పంటను సాగు చేస్తున్నారు. సన్న చిన్న కారు రైతులు దీర్ఘకాలిక పంటలకు స్వస్తి పలికారు. వరి పంటసాగుపై ఆసక్తి చూపడం లేదు. ప్రత్యామ్నాయంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని రైతులు సరికొత్త ఆలోచనతో కూరగాయల పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. వరి పంట సాగుచేస్తే పెట్టుబడులు అధికం కావడం దిగుబడి రాకపోవడంతో రైతులు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు.**

ఒకవైపు వరి పంటలు సరిచేస్తూ మరోవైపు కూరగాయల పంటను సాగు చేస్తున్నారు. భూగర్భ జలాలను దృష్టిలో ఉంచుకొని కూరగాయల పంటలు సాగుపై మొగ్గు చూపుతున్నారు. ఖరీఫ్, యాసంగిలో రైతులు ఇతర పంటలు సాగు చేస్తూ కూరగాయల పంటలు సైతం సాగు చేస్తున్నారు. వరి, మొక్కజొన్న, చెరుకు, సోయా, పొద్దుతిరుగుడు, కూరగాయల పంటలు కూడా రైతులు సాగుచేస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో తాడ్వాయి, రాజంపేట, లింగంపేట్, సదాశివ నగర్, ఎల్లారెడ్డి, గాంధారి, నాగిరెడ్డిపేట్, మాచారెడ్డి, రామారెడ్డితోపాటు దోమకొండ తదితర మండలాల్లో ఇతర మండలాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా 11 వందల ఎకరాల్లో 210మంది రైతులు కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. రైతులు యాసంగి, ఖరీఫ్ సీజన్ల వారిగా కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయలను వారం సంత, డైలీ మార్కెట్ కామారెడ్డి జిల్లా కేంద్రానికి, ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రానికి తరలిస్తున్నారు.

మండల కేంద్రాల్లో జరిగే వారం సంతకు పండించిన కూరగాయలను తరలిస్తూ విక్రయిస్తున్నారు. రోజువారిగా గ్రామాల్లో కూరగాయలను విక్రయిస్తున్నారు.

పందిరి సాగు పసందు..

రైతులు తమదైన శైలిలో వెదురు బొంగులతో పందిరి వేసి కూరగాయల పంటల సాగు విధానానికి కొత్త ఒరవడి తీసుకొచ్చారు. ప్రతి సంవత్సరం కూరగాయలు పంట సాగు చేసిన

ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక భారీ వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్ల వాన కారణంగా కూరగాయల పంట పూర్తిగా దెబ్బతింటుంది, దీంతో రైతులకు భారీ నష్టం వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో నష్టం వాటిల్లకుండా పందిరి సాగు విధానాన్ని ఎంచుకున్నారు. మూడు నెలల్లో పంట చేతికి వస్తుంది. నాలుగో నెల నుండి కూరగాయలను విక్రయిస్తారు. నెలకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు లాభం వస్తుందన్నారు.

లింగంపేట్ మండలంలో 90 ఎకరాలకుపైగా 30 మంది రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారు. మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన గుర్రపు సంతోష్ తన పంట పొలం వద్ద అర ఎకరా భూమిలో పందిరి సాగు విధానంలో కాకర కాయ, బీరకాయ, సొరకాయ, పొట్లకాయ, పంటను సాగు చేస్తున్నారు. పర్మళ్ల గ్రామానికి చెందిన కోడబోయిన బాలరాజు మూడు ఎకరాల్లో కాకరకాయ, బీరకాయ, సొరకాయ పందిరి వేసి సాగు చేస్తున్నారు, మిగతా పంటలైన టమాట టమాట పచ్చిమిర్చి పాలకూర బెండకాయ దోసకాయ మెంతెం కూర తోటకూర దొండకాయ వంకాయ తదితర పంటలు సాగు చేస్తున్నారు. పర్మళ్ల గ్రామంలో కూడబోయిన బాలరాజు. బాబురావు. రాజు. మహేష్ రావుల శ్రీనివాస్. పర్వయ్య పల్లె రాజు సాయిలుతోపాటు పదిమంది రైతులు కూరగాయల పంట సాగు చేస్తున్నారు. మండలంలోని మోతే గ్రామంలో రైతులు కొత్తిమీర, కరివేపాకు, పాలకూర, మెంతం కూర, బీరకాయ, వంకాయ, బెండకాయ సాగు చేస్తున్నారు. ఐలాపూర్ సురాయపల్లి సురాయపల్లి తండా శెట్టిపల్లి తండాలో గిరిజనుల సైతం కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. తాడ్వాయి మండలంలోని దేమే, కన్‌కల్, ఎర్రపాడు, నందివాడ, సంతాయి పేట్, దేవయ్యపల్లి, రాజంపేట మండలంలోని శివపల్లి గ్రామంలో అధిక శాతం మంది రైతులు కూరగాయల పంట సాగు చేస్తున్నారు.

**వారం సంతలో విక్రయాలు**



పందిరి విధానంలో సాగుచేసిన కాకరకాయ

కూరగాయల పంట మూడు నెలల్లో పంట చేతికొచ్చి వస్తుంది. మండల కేంద్రం, జిల్లా కేంద్రం, మునిసిపల్ కేంద్రాలు, వారసంతల్లో కూరగాయలను తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. ఎల్లారెడ్డి, లింగంపేట్, కామారెడ్డి, నాగిరెడ్డిపేట్, గాంధారి సంతతోపాటు గ్రామాల్లో రోజువారీగా కూరగాయలను విక్రయిస్తున్నారు.

**ఆర్డర్లపై శుభకార్యాలకు సైతం...**

అంతేకాకుండా శుభకార్యాలకు అవసరమైన కూరగాయలను సైతం అందిస్తున్నారు. శుభకార్యాలు జరుపుకునే వారు ముందస్తు సమాచారం అందిస్తే నేరుగా ఇంటి వద్దకే కూరగాయలను పంపిస్తున్నారు. దీంతో ఆర్థికంగా ఎదుగుతున్నారు. లాభాలు వచ్చిన నష్టాలు వచ్చినా కొంత మంది రైతులు దీర్ఘకాలిక పంటలకు స్వస్తి పలికి కూరగాయల పంటలు అంతర పంటలవైపే ఆసక్తి చూపుతున్నారు.



వార సంతలో సంతలో విక్రయిస్తున్న రైతు

### ప్రభుత్వం ప్రోత్సహించాలి

**కొడబోయిన రాజు -పరుమళ్ళ**

ప్రభుత్వం ప్రోత్సహించినట్లయితే మరింత కూరగాయల పంట సాగు చేస్తాం. ప్రస్తుతం ఎకరా లో కూరగాయలు పండిస్తున్న. నెలకు 25 నుంచి 30 వేల రూపాయలు లాభం పొందుతున్న. సబ్సిడీపై పరికారాలు అందించినట్లయితే ఎంతో ఉపయోగపడుతుంది.

### ఏడు సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న

**మేడి సాయిలు-మోతే**

ఏడు సంవత్సరాల నుంచి కూరగాయలు పంటలు సాగు చేస్తున్నా. పంటను వారం సంతకు తరలిస్తున్నాం. నష్టం వచ్చిన.. లాభం వచ్చిన కూరగాయల పంట సాగు చేస్తున్నాం అదనంగా ఆదాయం వస్తుంది. ఇతర పంటలు సాగు చేస్తూ కూరగాయల పంట కూడా సాగు చేస్తున్నాం.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- పల్లె దవాఖానాలు పరిశీలించిన డీపీవో పద్మజ



మాట్లాడుతున్న డీపీవో పద్మజ

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఇసన్నపల్లి, పెద్ద మల్ల రెడ్డి పల్లె దవఖానాలను జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్ట్ అధికారిణి పద్మజ బుధవారం పరిశీలించారు. రోగులకు అందుతున్న చికిత్స వివరాలు, చిన్నారుల వ్యాక్సినేషన్, గర్భిణీ స్త్రీల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఇసన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దావకానా పరిశీలించి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, హెచ్ ఇ వో వెంకటరమణ, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్న బహిరంగ క్షమాపణ చెప్పాలి

- రెడ్డి సంక్షేమ సంఘం డిమాండ్
- తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం



**నవతెలంగాణ-మోపాల్**

రెడ్డి సంక్షేమ సంఘం 369 తరఫున హనుమాన్ జంక్షన్ నిజామాబాద్‌లో ( తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ) దిష్టిబొమ్మ దహనం చేశారు. తీన్మార్ మల్లన్న రెడ్డిల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఖండిస్తున్నామని అన్నారు. ఆ వ్యాఖ్యలను వాపసు తీసుకొని రెడ్డి జాతికి రెడ్డి కులానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే రెడ్డి సంఘాల కలిసి నిర్ణయించి తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడిపల్లి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మూల జనార్దన్ రెడ్డి, కోశాధికారి అన్నం సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గాదరి సంజీవరెడ్డి, సాయిరెడ్డి, విజయేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ల్యాబ్ గంగారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ సవరించాలి

- సీపీఐ(ఎం) వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-వర్ని**

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, శ్రామిక ప్రజానీకానికి వ్యతిరేకంగా ఉందని, బడ్జెట్ ను సవరించి, తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల నాయకులు సాయిబాబు, సురేష్ బుధవారం తహసీల్దార్ సాయిలుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో పసుపు బోర్డు, జక్రాన్ పల్లిలో విమానాశ్రయం, బోధన్ నుండి బీదర్ వరకు రైల్వే లైన్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల ఊసేత్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ ను సవరించకపోతే తెలంగాణ ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు.

## పదేళ్లుగా పునాదులకే పరిమితం

- స్త్రీ శక్తి భవనం లేక ఇబ్బందులు



భవన నిర్మాణంకోసం తీసిన పునాదులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

గత పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత పట్టణంలోని 35వ వార్డులో స్త్రీ శక్తి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అప్పటి నుంచి పునాదులకే పరిమితమైంది. కాగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేశారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించగా పనులు ముందుకు సాగలేదు. సుమారుగా 25 లక్షల వ్యయ అంచనాతో పనులు ప్రారంభించిన భవన నిర్మాణం పూర్తికాలేదు. స్త్రీ శక్తి భవనం పూర్తి కాకపోవడంతో ఆర్పీలు, సమాఖ్య అధ్యక్షులు, మహిళా సంఘాల సమావేశాలకోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్మూర్లో మొత్తం.1106 మహిళ సంఘాలు, 11,060 మంది సభ్యులు ఉన్నారు. ఆర్పీలు, సమైక్య అధ్యక్షులు మహిళ సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తారు. స్త్రీశక్తి భవనం పూర్తి కాకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెట్ల కింద, అద్దె భవనాలలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా స్త్రీశక్తి భవన నిర్మాణం పూర్తి చేయాలని మహిళ సంఘాల సభ్యులు కోరుతున్నారు.. ఏ కాంట్రాక్టర్ ఈ భవన నిర్మాణానికి టెండర్ వేయడం లేదు. దీంతో సిఆర్పి భవనం పునాదులకే పరిమితమైంది. ప్రస్తుతం దీని పరిస్థితి అధ్వానంగా తయారైంది .సుమారుగా 10 ఏళ్ల క్రితం చేపట్టిన పనులు అలాగే ఉన్నాయి. శిలాఫలకం సైతం ధ్వంసం అయింది.



ధ్వంసమైన శిలాఫలకం

**ఉన్నత అధికారులకు నివేదిస్తా...**

**ఉదయ్ శ్రీ, టౌన్ మెషిన్ కోఆర్డినేటర్, ఆర్మూర్.**

నిలిచిపోయిన సిఆర్‌సి భవన నిర్మాణానికి టిఎల్ఎఫ్ తరఫున ఉన్నత అధికారులను కోరుతాం. భవనం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలు నిర్వహిస్తాం. సంబంధిత ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలిపాం.

## సకాలంలో రుణాలు చెల్లించాలి

- బ్యాంక్ సిబ్బంది

**నవతెలంగాణ-మోర్తాడ్**

మండల కేంద్రంలోని కోపరేటివ్ సాకార బ్యాంకులో మహిళా సంఘాల తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని బ్యాంక్ సిబ్బంది కోరారు. బ్యాంకులో రణాలు తీసుకున్న మహిళా సంఘాలు సభ్యులు రుణాలు చెల్లించకపోవడంతో బ్యాంక్ సిబ్బంది బుధవారం లబ్దిదారుల వద్దకు వెళ్లి తక్షణమే రుణాలను చెల్లించాలని నోటీసులను జారీ చేశారు. సంఘ సభ్యులు రుణాలు చెల్లించకుండా సంవత్సరానికి పైగా కాలం గడపడంతో బ్యాంక్ వడ్డీ అధికమవుతుందని, తక్షణమే సభ్యులందరూ సకాలంలో చెల్లించాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులు సిసి సిఏలతో సహా బ్యాంక్ సిబ్బంది మండల కేంద్రంలోని కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ల వద్ద గల మహిళల వద్దకు నేరుగా వెళ్లి తాము తీసుకున్న రుణాలను చెల్లించాలంటూ సూచించారు. లేనియెడల బ్యాంక్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాంకు రికవరీ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, ఐకెపి సీసీలు, సిఏలు ఉన్నారు.



నోటీసులు అందజేస్తున్న బ్యాంకు సిబ్బంది

## బహుజనుల ధైర్యం సీఎం రేవంత్ రెడ్డి

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన ధైర్యం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి రాజ్యాధికారం ఇయ్యాలనే తపనతో బీసీలకు స్థానిక సంస్థల్లో పార్టీ పరంగా కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని బాస వేణుగోపాల్ యాదవ్ శాలువాతో సత్కరించారు.



సీఎంను సన్మానిస్తున్న బాస వేణగోపాల్‌యాదవ్

## కుక్కల దాడుల్లో ఇద్దరికి గాయాలు

- భయాందోళనలో స్థానికులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో బుధవారం సాయంత్రం కుక్కల దాడుల్లో యూకేజీ చదువుతున్న వివాంచ్ అనే బాలునికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ బాలునితో పాటు నందకిషోర్ అనే వ్యక్తికి గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఒక ఆస్పత్రికి తీసుకెళ్లినట్టు స్థానికులు తెలిపారు.



గాయపడ్డ చిన్నారి

## ఉద్యోగ విరమణ మహోత్సవం

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పిటిఎఫ్ గంగారం గత నెల 31న ఉద్యోగ విరమణ పొందారు. బుధవారం గంగారంకు సన్మాన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రామ్ గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. మండల విద్యాధికారి రేణుక ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని, నిస్వార్థంగా అందించిన సేవలే ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. అనంతరం గంగారం ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అంక్సాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి, పాఠశాల ఉపాధ్యాయిని సరస్వతి, ఉపాధ్యాయులు రాములు, శ్రీనివాస్, విజయ్ కుమార్, సునీల్ కుమార్, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు రఘునాథ్, నాగేంద్ర పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ రవీందర్



అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ

**నవతెలంగాణ-రామారెడ్డి**

ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే అపరిచిత లింకులు తాకవద్దని ఏఎస్ఐ రవీందర్ ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులను ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో చిక్కితే వెంటనే పోలీస్ స్టేషన్లో లేదా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**NOTICE TO SHOW CAUSE IN THE COURT OF HON'BLE 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE AT NIZAMABAD**
**S. O. P. No. 28/ 2024**

**Between:-**
ChowkiLaxmi & ano ...**Petitioners**
**And**
Asst. P.F. Commissioner & ano ...**Respondents**

**To,**
To whomsoever it may concern
The Petitioners filed Succession O.P for Succession Certificate u/s 372 of Indian Succession Act. You are hereby required to appear before this court on **13-03-2025** in the fore noon at 10.30 a.m. either in person or pleader duly instructed and able to answer all the material questions related to the above proceeding For Issuance of Succession Certificate.

Take notice that in case of your default in your appearance on the date mentioned above, the matter will be heard and decided in your absence on the material available before the court. You shall also bring or send through your pleader, all the documents and other material to the said proceedings and you are hereby required to file counter in the said proceedings.

Given under my hand and the seal of the court on this the day of Judge

**// BY ORDER OF THE COURT //**
**Yerram Ganapathi**
**Advocate, Nizamabad**

**IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT NIZAMABAD**
**O. S. No. 147/2024**

**Between:-**
Gondala Akhila d/o late Anand rao, age: 24 years, Occ: nil, r/o 10-14-1827, Sitaram Nagar,Nizamabad ...**Plaintiff**
**AND**
1. Branch Manager, HDFC Bank, H- No. 6-26-132 and 133, Ground floor, Shraddhanand Gunj, Namdev wada, Dubba road, Nizamabad.
2. To whomsoever it may concern ...**Defendants**

To Defendant no.2
To whomsoever it may concern
Whereas the plaintiff has instituted a suit against you for declaring plaintiff as legal heir of late Gondala Saroja, if any person has any claim or objections are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such question on the **27th day of February 2025 at 10.30 a.m.,** in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you relied in support of your defence.

Take notice that in default of your appearance on the day above mentioned, the petition will be determined in your absence.

**// BY ORDER OF THE COURT //**
**Yerram Vignesh**
**Advocate, Nizamabad**